





## పేద ప్రజలకు వందేళ్లుగా

# ఎర్ర జెండానే భరోసా

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు**

**కూనంనేని సాంబశివరావు**

**ఉమ్మడి పెనగడప పంచాయతీ**

**నుంచి120కుటుంబాలు సిపిఐలో చేరిక**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కార్మికులకు కర్షకులకు పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. చుంచుపల్లి మండలం ఉమ్మడి పెనగడప గ్రామ పంచాయతీ పరిధిలోని పెనగడప గ్రామంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిపిఐ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గడిచిన ఎనిమిది నెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిస్కారంకోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపు ఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యపై ప్రత్యేక ద్రుష్టి సారించానని, సీతారామ ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి మళ్లించేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నానని, త్వరలో నియోజకవర్గ రైతాంగానికి నీటి సమస్య తీరనుందన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషిచేయాలని సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, బొర్ర కేశవరావు, నాయకులు తోట రాజు, నీడాల సుధాకర్, మన్నే భద్దరరావు, పాల్గొన్నారు.

## సురవరం కృషి అనన్యమైనది

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

3 లో..



# రాష్ట్రాల అభివృద్ధికి మోడీ సహకారం మరువలేనిది

**- అన్ని ప్రాంతాల్లో బిజెపిని బలోపేతం చేస్తాం - మోడీ పథకాలు పేద ప్రజలకు రైతులకు వరం**

**- సభ్యత్వాల నమోదు విస్తృతంగా చేయాలి - బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** రాష్ట్రాల అభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ సహకారం మరువలేనిదని పేద ప్రజల రైతుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి మోడీ అని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల పొలిటికల్ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అనేకమంది ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుందని భవిష్యత్తులో అన్ని ప్రాంతాల్లో బిజెపిని బలోపేతం చేస్తామని పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొత్తగూడెం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదులో భాగంగా జిల్లాస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కే.వి.రంగా కిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల పొలిటికల్ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటినుండి భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని రైతులకు పేద మధ్యతరగతి వర్గాల వారికి పలు రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. కరోనా వచ్చిన విపత్కర పరిస్థితుల నుండి ముందస్తు నిర్ణయాలతో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పేరుతో పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 10 లక్షల కోట్లకు పైగా నిధులు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించిందని వివరించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సెంట్రల్ విజిలెన్స్ కమిటీ దృష్టికి తీసుకు వెళ్లినట్టు పేర్కొన్నారు. కుటుంబ పాలన అవినీతి కుంభకోణాల చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగట్టి దేశం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి జిల్లాలో అత్యధిక సభ్యత్వం నమోదు చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అతిథిగా విచ్చేసిన దళిత మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 1న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారని జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4న మండల కేంద్రాలలో సెప్టెంబర్ 5న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు జిల్లా అధ్యక్షుని సహకారంతో సభ్యత్వ నమోదు కన్వీనర్లు నియోజకవర్గ కన్వీనర్లు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల కోఆర్డినేటర్లు కేంద్రాల వారిగా ప్రతి పోలింగ్ బూతులలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జరిగేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు కార్యకర్తలు పోటీ చేసి వార్డు మెంబర్ నుండి జడ్పిటిసి వరకు గెలిచి ప్రజాప్రతినిధులు కావాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తూ జిల్లా వ్యాప్తంగా సభ్యత నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య జిల్లా సభ్యత కమిటీ కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజాధర్మ పైడిపాటి రవీందర్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు సభ్యత్వ నమోదు కమిటీ జాయింట్ కన్వీనర్ కొలిక పోగు ముసలయ్య మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బానోతు విజయలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి సభ్యత్వ నమోదు కమిటీ జాయింట్ కన్వీనర్ తాటిపాముల ఐలయ్య జిల్లా అధికార ప్రతినిధి సభ్యత్వ నమోదు కమిటీ కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి పోడియం బాలరాజు కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్ రాష్ట్ర జిల్లా పదాధికారులు నియోజకవర్గ కన్వీనర్లు బలగాని గోపికృష్ణ పున్నం బిక్షపతి గొల్ల కోటి త్రినాధరావు తిమిరి నరేంద్రబాబు జిల్లాలో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటిస్థలం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**అనుమతి లేకుండా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం**

**విలేకరుల సమావేశంలో బాధితుడు చల్లా మణి**



**అక్షర విజేత ఖమ్మం టౌన్**
భార్యకు వారసత్వంగా ఇచ్చిన ఇంటి స్థలమును రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ అక్రమంగా ఆక్రమించుకుని నాలుగు అంతస్తుల బిల్డింగు కడుతున్న పసుమర్తి శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చల్లా మణి విలేకరుల ముందు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చల్లా మణి మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఇంటి నెంబర్ 10-2-5 లో గల సుమారు 200 గజాల ఇంటి స్థలాన్ని మామ జన్ను మహంతి స్వామిరావు మరణించక ముందు తన భార్య స్వప్నకు వారసత్వంగా ఇచ్చిన స్థలాన్ని జన్ను మహంతి వెంకటేశ్వరమ్మ, జయంత్, సూర్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్ లు కలసి అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, కేసు నమోదైనా అట్టి స్థలంలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కడుతూనే ఉన్నారని ఆరోపించాడు. జిల్లా అధికారులే తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

### భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఎల్ఐసికి ఇవ్వాలన్న

# నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనేఉపసంహరించుకోవాలి

**-ముదాం శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి**




**అక్షర విజేత ఖమ్మం**
భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఎల్.ఐ.సి కి ఇవ్వాలి అని ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాల్సిందిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాస్ రావు డిమాండ్ చేసినారు ఖమ్మం నగరంలోని జూబ్లీ క్లబ్ సెంటర్లో ఈరోజు జరిగిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ 3600 కోట్ల రూపాయలు ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు దక్కకుండా చేయడానికి ఎల్ఐసి కి ఇవ్వాలనే తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఇప్పటికే అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ నానా కష్టాలు పడుతున్న నిర్మాణ కార్మికులకు ఎల్ఐసి కి ఇవ్వాలనే నిర్ణయం పెద్ద గుదిబండగా మారనుందని అన్నారు లేబర్ ఆఫీస్ ద్వారా ఇస్తున్నటువంటి నిధులు కార్మికులకు అందకుండా పైరవీకారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం నిర్మాణ కార్మికులకు శాపంగా మారనుంది ఎల్ఐసి కి నిధులు అప్పగిస్తే ఇన్సూరెన్స్ కంపెనీ వారు పెట్టే నిబంధనలు సామాన్య కార్మికులు వాటిని అర్థం చేసుకోలేక ఆ సర్టిఫికెట్స్ తేలేక పూర్తిగా నష్టపోయే పరిస్థితి దాపురించుతుంది అందుకే ప్రభుత్వం మరొకసారి ఆలోచించి ఎల్.ఐ.సి కి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇప్పుడు నడుస్తున్న పద్ధతిలోనే క్లైములు ఇస్తూ ఈ వ్యవస్థలో ఉన్న దళారీ వ్యవస్థను అరికట్టాలని అవినీతి అధికారులను కూడా కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డోనోజు లక్ష్మయ్య అమరబోయిన లింగయ్య ఎర్ర మల్లికార్జున్ టీవీ రమణ మేడికొండ నాగేశ్వరరావు బెల్లంకొండ లింగయ్య పోతం సీతారాములు పోతం విశ్వనాథం దోమల నాగరాజు కొట్టే చిన్న గోడ రాంబ్రహ్మం గౌడ్ మార్బుల్ సంఘం అధ్యక్షులు రెంటపల్లి మోతీరయ్య నాగుల్ మీరా మౌలానా సైదులు బానిస వెంకటేశ్వర్లు బండి పుల్లయ్య,బండి శ్రీనివాసరావు జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం మార్బుల్ మేస్త్రీల సమ్మె విరమణ



**అక్షర విజేత ఖమ్మం:**
నగరంలోని 15-8-2024 నుండి 24-8-2024 వరకు రేట్లు పెరగాలని సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని అడ్డాల మార్బుల్ మేస్త్రీ లు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఒకే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా తీర్మానం చేశారు ఒకే సంఘం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఈరోజు నుండి నడుస్తుందని తెలిపారు 25-8-24 న ఎస్కె గోరెమియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రేట్లు పెంచుకొని టకు రేపటినుండి 26-8-2024 సోమవారం నుండి పనులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ సమావేశానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి ముద శ్రీనివాసరావు గారు హాజరై శుభాకాంక్షలు తెలియజేసినారు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని అలా ఉంటే ఏ సమస్య అయినా వెంటనే సాధించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేసినారు అధ్యక్షులు రెంటపలి ల్లమోతేరయ్య మాట్లాడుతూ మాకు సహకరించిన టువంటి అందరికీ షాపు యజమానులకు బిల్డింగ్ వర్కర్స్ యజమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఎస్కె జానీమియా, బండి పుల్లయ్య,ఎండి వాజిద్, ప్రధాన కార్యదర్శిగోరేమియా,కోశాధికారి మౌలానా, ఉపాధ్యక్షులు ఎండి గౌస్,సహాయ కార్యదర్శిఎస్కేయాకూబ్ పాషా, ప్రచార కార్యదర్శి ఎస్కే జానీమియా, షేక్ మీరా, కార్యవర్గ సభ్యులుబండిరమేష్, ఎస్కేయాకూబ్, పాషా బాడిశ వెంకటేశ్వర్లు ఎస్కే జానీ మియా, నల్లగట్ల నరసయ్య, ఎస్కే సలీం, షేక్ రషీద్, ఎం నాగరాజు, పెరుమల్లపల్లి మహేష్, కర్నె కోటేశ్వరరావు, సమ్మె విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలుతెలియజేసినారు

# ఎల్వోసీ అందజేత



అక్షర విజేత గద్వాల్ టౌన్
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వి. రాజు మాచన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు నాయకులు గోపాల్, విశ్వనాథ్ రెడ్డి, ఆంజనేయులు, గోపాల్ రెడ్డి, హరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం తప్పెట్ల మొరుసు గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ తమున్ని కుమార్తె రిసెప్షన్ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాము, జనార్ధన్ గౌడ్,తిమ్మప్ప గౌడ్,రాయపురం వీరేష్,బాసు గోపాల్,రాజు,పోకకు ఈరన్న,దేవరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగుట్ట దేవాలయం అభివృద్ధి గురించి ఎంపీ డీకే అరుణ్‌కి వినతి

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**



జడ్చర్ల నియోజకవర్గంలో స్వయంభుగా వెలసిన పెద్దగుట్ట లో ఉన్న శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా డీకే అరుణమ్మ పాలమూరు ఎంపీ గా కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆయన కేంద్ర నిధుల ద్వారా అయినా పాలమూరు జిల్లాకే ఒక పుణ్యక్షేత్రంగా పెద్దగుట్ట రంగనాయక స్వామి దేవాలయం నిలిచే విధంగా అభివృద్ధి చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొంగలి శ్రీకాంత్ మరియు భారతీయ జనతా పార్టీ జడ్చర్ల టౌన్ నాయకులైన సామల నర్సింగ్ బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల కృష్ణ టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ జడ్చెర్ల రూరల్ మండల అధ్యక్షులు రమేష్ మండల నాయకులు మల్లేష్ టౌన్ బీజేవైఎం అధ్యక్షులు నరేష్ కిషన్ మార్చడం అధ్యక్షుడు నవీన్ రెడ్డి గొల్లపల్లి శ్రీనివాసులు మరియు ముఖ్య నాయకులు డీకార్నమ్మ దృష్టికి దృష్టికి తీసుకువెళ్లారు.. తాను త్వరలో ఆలయాన్ని కూడా సందర్శిస్తానని నాయకులకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన జడ్చర్ల టౌన్ బిజెపి నాయకులకు ధన్యవాదాలు. డాక్టర్ కొంగలి శ్రీకాంత్ న్యాయవాది భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు జడ్చర్ల నియోజకవర్గం

## క్రీడలను ప్రోత్సహించే విధంగా

# ప్రభుత్వం ముందుకు పోతుంది

**- క్రీడల్లో చదువులో యువకులు రాణించాలి - భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** వివిధ క్రీడలలో పాల్గొంటున్న యువ క్రీడాకారుల ప్రతిభ పాటవాలు నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మేజర్ ధ్యాన్చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను నైపుణ్యాలను వెలికి తీసుకొని పథకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని తప్పనిసరిగా గెలవడానికి యువకులు ప్రయత్నించాలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్ లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్ లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ అథ్లెటిక్స్ విభాగాలలో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహీధర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ క్రీడాకారులను గుర్తించి అథ్లెటిక్స్ లో 50 మంది, ఆర్చరీ లో 40 మంది క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 29న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందించడం జరుగుతుందని యువకులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్, హాకీ కోచ్ ఇమామ్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ జిల్లాలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్ లో అధిక సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు- 2024 కార్యశాల( వర్క్ షాప్) జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభ్యత్వ నమోదు- 2024 కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి మాట్లాడుతూ జిల్లా మండల బూత్ స్థాయి మరియు మోర్చాలు ఆగష్టు 30 వరకు వర్క్ షాపులు నిర్వహించి జిల్లాస్థాయిలో ఐదుగురు,మండల స్థాయిలో ముగ్గురు,శక్తీ కేంద్రం లో ఇద్దరు కన్వీనర్లను నియమించి సభ్యత్వ నమోదు పై క్షేత్రస్థాయి వరకు అవగాహన కల్పించాలని ప్రతి బూత్ లో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని వనపర్తి అసెంబ్లీలో 294 బూత్ లకు గాను 48 వేలు లక్ష్యంగా పనిచేయాలని తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో వనపర్తి అసెంబ్లీలో 63 వేల ఓట్లు వచ్చాయని అందులో 75% తగ్గకుండా 48 వేల సభ్యత్వాలు చేయించి రాష్ట్ర పార్టీకి పంపించాలని సూచించారు. సభ్యత్వాలను నాలుగు రకాల ఫార్మాట్ లలో మొదటిది ఓటరు ఫోన్ తో మిస్డ్ కాల్స్ ద్వారా రెండు నమో యాప్, మూడు ఫోన్ లేని ఓటర్లకు ఫిజికల్ ఫామ్ ఫిలప్ నాలుగు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా సభ్యత్వం పొందవచ్చునని అందరూ కూడా ఆన్లైన్లోనే సభ్యత్వాలు పూర్తి చేయాలని సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదు ప్రారంభమై 25వ తేదీ వరకు మొదటి దశ పూర్తవుతుందని, అక్టోబర్ 1-15 వరకు చివరి దశ పూర్తవుతుందని 2013 నుంచి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన పార్టీగా బీజేపీ చరిత్ర సృష్టించిందని కార్యకర్తల బలంతోనే మూడవ పర్యాయం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యారని దేశంలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని కార్యకర్తల బలం బిజెపికి ఉన్నదని మరొకమారు సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమం ద్వారా మన రికార్డును మనమే తిరగరాయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ రాష్ట్ర నాయకులు, బి శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్, పి అలివేలమ్మ, కదిరే మధు, కే మాధవరెడ్డి, సుమిత్రమ్మ ఏ.సీతారాములు, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, ముప్పూరి చెన్నయ్య, పెద్దిరాజు, మనీ వర్ధన్ సాగర్, బచ్చు రాము, అశ్విని రాధ, రాజశేఖర గౌడ్, గంధం ప్రవీణ్, ఎండి ఖలీల్, సూగూరు, లక్ష్మీ, కవిత, మల్లికార్జున్, బుచ్చిబాబు గౌడ్, వెంకటేష్, అజయ్ గౌడ్, తిరుపతయ్య, విష్ణువర్ధన్, నారాయణ మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

**అంబులెన్స్ సదుపాయం కల్పించాలి**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 23 మంది వైద్యులకు గను 12 మంది వైద్యులు మాత్రమే ఉన్నారని ఇద్దరు గైనకాలజిస్టులకు గాను ఒక్కరే ఉన్నారని అదేవిధంగా ఆర్థోపెడిక్ కంటికి వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి 24 గంటలు ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గతంలో 50 పడకలకు 50 ఆక్సిజన్ కనెక్టర్స్ ఉండగా ఇప్పుడు కేవలం 20 మాత్రమే ఉన్నాయని తెలిపారు. డయాలసిస్ సెంటర్ మంజూరై నెలలు గడుస్తున్నా ఇంకా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రాలేదని వెంటనే డయాలసిక్ సెంటర్ ప్రారంభించాలని కోరారు. లక్ష మందికి పైగా జనాభా కలిగిన పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు అత్యవసర సేవలకు ఆసుపత్రికి రావాలన్నా ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, కొళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కటికల రంజిత్, సరోజ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రత్యేక పూజలు.. సందడి వాతావరణం**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి)నందు శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భం గా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు వాహనపూజలు తలనీలాలు అమ్మవారికి ఒడిబియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.ఇదిలా ఉండగా శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో త్వరలో చేపట్టబోయే పునః నిర్మాణములకు ఇల్లందు సుభాష్ నగర్ కు చెందిన అమ్మవారి భక్తులు మూట వేముల రాజ్యలక్ష్మీ-రాజనర్సు దంపతులు రూ. 5,116లను విరాళముగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందించారు.